# గంట.. గంటకు టెన్షన్..!

- ఎగ్జిట్ పోల్‌లో వాస్తవికత ఎంత.?
- ఓటర్ల నాడి అద్దం పట్టేనా..?
- అసక్తికరంగా ఎమ్మిగనూరు
- 4వ తేది కోసం అభ్యర్థులు ఎదురుచూపులు

**ఎమ్మిగనూరు క్రైం ,జూన్ 02 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రజలు ఎప్పటి నుంచో తీవ్ర ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ఎగ్జిట్ పోల్స్ వచ్చేశాయి. రాష్ట్రంలో ఎన్నికలు ముగిశాక వివిధ సంస్థలు ఎన్నికల ఫలితాల అంచనాలపై సర్వే జరిపాయి. లోక్ సభ ఎన్నికలు పూరైన నేపథ్యంలో శనివారం సాయంత్రం 6.30 నిమిషాలకు ఎగ్జిట్‌పోల్స్ విడుదల చేశాయి. అత్యధిక సర్వే సంస్థలు వైసిపిదే అధికారమంటూ పేర్కొన్నాయి. మరి కొన్ని సంస్థలు కూటమిదే అధికారమని ప్రకటించాయి. శాసనసభ ఎన్నికల పోలింగ్ మే 13వ తేదిన ముగిశాయి. అప్పటి నుంచి ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి..? అధికారం ఎవరికి దక్కుతుందో అనే అంశాలపై రాజకీయ పక్షాల నేతలు, కార్యకర్తలు, ప్రజలు తర్జనభర్జన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ప్రకటించడంతో కూటమి పార్టీలు, అధికార వైసిపి ఎవరికి వారే తమదే అధికారం తమదేనని స్వయంగా ప్రకటించుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికల సంగ్రామం ముగిసింది. ఇక ఫలితమే తేలాల్సి ఉంది. జూన్ 4వ జరిగే కౌంటింగ్కు..కౌంట్ డౌన్ మొదలైంది. అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. దీనికి సంబంధించి సర్వం సిద్ధమైంది. ఈనేపథ్యంలో పోటి చేసిన రాజకీయ పార్టీల అభ్యర్థుల్లో గంట..గంటకు టెన్షన్ పెరుగుతోంది. తమ అంచనాలు ఫలిస్తాయా..? గెలుస్తామా.? ఓటర్లు తమను అనుగ్రహించారా.? లేదా.?వంటి ప్రశ్నలతో నిద్రలేని రాత్రుళ్లు గడుపుతున్నారు. అయితే అనూహ్యంగా పెరిగిన ఓటింగ్ శాతంతో రాజకీయ పార్టీలు కలవర పడుతున్నాయి. ఓటర్ నాడి అంతుచిక్కడం లేదు.

**- అసక్తికరంగా ఎమ్మిగనూరు..!**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారన్న దానిపై ఒక స్పష్టత రావడం లేదు. ప్రధానంగా ఈ ఎన్నికల్లో వైసిపి, టిడిపి అభ్యర్థుల మధ్యనే ఉంది. ఓటర్లు తెలిపిన వివరాల ప్రకారం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఒక్కో ఓటుకు వెయ్యి రూపాయలు చొప్పున పంపిణీ చేసినట్లు సమాచారం. అధికార ఓటుకింత చొప్పున కుటుంబంలో ఎంత మంది ఓటర్లు ఉంటే అంతమందికి పంపిణీ చేశారు. అయితే ప్రతి పక్ష పార్టీ మాత్రం కొన్ని వార్డులలో కొంతమంది ఓటర్లకు మాత్రమే డబ్బులు పంపిణీ చేసి మిగిలిన ఓటర్లకు డబ్బులు ఇవ్వకపోవడంతో ఓటర్లు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దీంతో ఓటర్లు ప్రతిపక్ష కౌన్సిలర్లను ప్రశ్నిస్తే..మాకు డబ్బులు అందలేదు, వచ్చిన తరువాత ఇస్తాం అని చెప్పి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. దీంతో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఇంటి దగ్గరకు వెళ్లి మాకు డబ్బులు ఎందుకు ఇవ్వలేదని..మాకు డబ్బులు ఇవ్వాలని ఓటర్లు ఆందోళన చేసినట్లు సమాచారం. దీంతో ఓటర్లు ప్రతిపక్ష పార్టీపై మండి పడుతూ అధికార పార్టీ వైపు ఓటర్లు మొగ్గు చూపినట్లు సమాచారం. అయితే ఓటర్లు మాత్రం ఓటుకింత అని తీసుకొని..ఓటు మాత్రం ఎవరికి వేశారనేది..రహస్యంగానే ఉండిపోయింది. కొంతమంది ఓటర్లను పోలింగ్ కేంద్రాల దగ్గర పార్టీ నాయకులు అడిగితే..మీ పార్టీకే వేశాం అని చెప్పి చేతులు దులుపుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో అభ్యర్థుల్లో ఓటు ఎవరికి వేశారనేది..స్పష్టంగా తెలికయపోవడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎవరికి వారు మేం గెలుస్తామని చెబుతున్నారే గాని సుమారుగా ఇన్ని వేల ఓట్లతో గెలుస్తామని ఎవరూ చెప్పలేకపోతున్నారు. ప్రతి ఎన్నికలకు ప్రజల్లో ఒక ఆలోచన, అవగాహన పార్టీల మీద ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఓటింగ్ శాతం పెరిగింది. ఇలా పెరిగిన ఓటింగ్ శాతం ఏ పార్టీకి అనుకూలంగా ఉంటుందో అంచనా కూడా అందడం లేదు. ఈ నియోజకవర్గ ఫలితాలు ఎలా ఉన్నా అది రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమే అవుతుంది. ఈ ఫలితాలు కోసం ఒక్క రోజు ఎదురు చూడక తప్పదు. జూన్ 4న జరిగే కౌంటింగ్ కు కౌంట్ డౌన్ మొదలైంది. మంగళవారం వెలువడే ఎన్నికల ఫలితాల కోసం సర్వత్ర ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు.

> **"శాసనసభ ఎన్నికల్లో ఎవరు గెలవబోతున్నారు..ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి..కూటమి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందా..? వైసిపి రెండోసారి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందా..? అనే దానిపై గత ఆరు నెలలుగా ఎక్కడ చూసినా చర్చ సాగుతోంది. పోలింగ్‌కు ముందు పలు సర్వే సంస్థలు ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయనే అంచనాలు ప్రకటించగా.. పోలింగ్ అనంతరం ఓటింగ్ సరళి, ఓటర్ల అభిప్రాయం ఆధారంగా ఎగ్జిట్ పోల్స్‌నిర్వహిస్తారు. శనివారం సార్వత్రిక ఎన్నికలు చివర దశ పోలింగ్ పూర్తయిన వెంటనే ఎగ్జిట్ పోల్ సర్వేలను ఆయా సంస్థలు ప్రకటించాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మెజార్టీ స్థానాలను కొన్ని సర్వే సంస్థలు కూటమి అని పేర్కొంటే..మరి కొన్ని సర్వే సంస్థలు వైసిపిదే అధికారం అంటూ ప్రకటించాయి. ఓటరు దేవుళ్లు ఎవరికి పట్టం కడుతున్నారో అనేది తెలియాలంటే 4వ తేది వరకు వేచి చూడాల్సిందే..!"**

## ఎగ్జిట్ పోల్‌లో నిజానిజాలు.. నిగ్గు తేలేనా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈ నెల నాలుగో తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.. ఇందులో భాగంగా ఎగ్జిట్ పోల్స్ రూపంలో పలు సంస్థలుపార్టీల జాతకాలు బయటపెట్టాయి.. మరి ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పే విషయాలన్ని నిజమవుతాయా.. ఆయా సంస్థలు ప్రకటించిన ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎంత వరకు వాస్తవికత దగ్గరకు వచ్చాయి అనే దానిపై కూడా రాజకీయ పక్షాలలో చర్చ సాగుతోంది.. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు లోకసభ స్థానాలు ఉన్నాయి.. వీటిలో 13 స్థానాల్లో టిడిపి పోటీ చేయగా ఒక స్థానం బీజేపి పోటీ చేసాయి.. మెజార్టీ సర్వేసంస్థలు ఉమ్మడి కర్నూలు జిల్లాలో కూటమికే అధికారం అంటూ పేర్కొంటున్నాయి..గతంలో జరిగిన సర్వే సంస్థల అంచనాలు కొంతవరకు నిజమయ్యాయి.. కేకే స్ట్రాటజీ సంస్థ ఉమ్మడి కర్నూలుజిల్లాలో 12 స్థానాలు టీడీపీ కూటమి కైవసం చేసుకుంటుందని పేర్కొంది.. చాణక్య స్ట్రాటజీస్ సర్వే సంస్థ టీడీపికి 10 సీట్లు నాలుగు చోట్ల వైసీపీ, ఒక చోట టఫ్ ఫైట్ ఉంటుందని తెలిపింది.. ఇక ఆత్మసాక్షి సంస్థ వైకాపాకు 13 సీట్లు, టీడీపికి ఒక స్థానం మాత్రమే వస్తుందని పేర్కొంది.. రాష్ట్రంలో 21 సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ప్రకటిస్తే 18 సంస్థలు రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకిరాబోతుందని ప్రకటించాయి.. ఓటర్ దేవుళ్లు తమ అమూల్యమైన ఓటు ఏ పార్టీకి వేశారనేది తెలియాలంటే మంగళవారం నాలుగో తేది వరకు వేచి ఉండాల్సిందే.. ఎవరికి ఎంత మెజార్టీ వస్తుందో అనే దానిపై లక్షల్లో బెట్టింగ్‌లు జరుగుతున్నాయి.. ఒక ప్రాంతంలోనైతేఇరు పార్టీల గెలుపు ఓటమిలపై పొలాలలను పందెం కాసినట్లు సమాచారం..ఇక ఎగ్జిట్ పోల్స్‌లో మెజార్టీ సర్వే సంస్థలు కూటమికే అధికారమంటూ తెలుపుతుండడంతో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలల్లో జోష్‌ను నింపింది.. మరోవైపు కొన్ని సర్వే సంస్థలు మళ్లీ వైకాపాదే అధికారం అంటూ పేర్కొవడంతో ఆ పార్టీలో శ్రేణులలో కొంత ఆత్మ స్థైర్యాన్ని నింపింది.. ఏది ఏమైనా ఈ ఉత్కంఠ వీడాలంటే మంగళవారం వరకు నిరీక్షించాల్సిందే..

## సామాన్యుడా సర్దుకుపో లేదంటే.. స్వామి భక్తిలో సర్వం కోల్పో(యింది)తున్నది నువ్వే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎంతో మంది రాజకీయ నాయకులు రాసక్రీడలో సామాన్యులు స్వామిభక్తి పేరుతో సర్వం కోల్పోయి తోటి సామాన్యులతో వైరం పెంచుకోవడం కొనసాగుతూ వచ్చింది. ఈ ప్రభావం నేడు వెలువడనున్న ఎగ్జిట్ పోల్స్, జూన్ 4వ తేది వెలవడనున్న ఎగ్జాట్(తుది) ఫలితాల పై తీవ్ర ప్రభావం చూపనుందని ప్రతి పౌరుడిలో, సామాన్య రాజకీయ కార్యకర్తల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఓ వర్గంలో ఆందోళన వ్యక్తమవుతుంటే మరో వర్గంలో తమ పై జరిగిన దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలన్న ఆశ స్పష్టంగా కనిపిస్తుంది. ఏది ఏమైనా సామాన్యులను రెండు వర్గాలుగా చీల్చి రాజకీయ రాసక్రీడ ఆడుతున్న పెద్దలు మాత్రం వారి అధికార దాహానికి పేదలను బలి చేస్తున్నట్లు కనిపిస్తుంది. సామాన్యుడా నీవు ప్రతీకారం తీర్చుకోవడం కోసమో లేదంటే మరింత రెచ్చిపోవడం కోసమో తెగబడితే నీ కుటుంబమే రోడ్డునపడక తప్పదన్న విషయాన్ని గుర్తించు. నా తోటి వాడే కదా నాకు చేసింది కొంత హాని అని సర్దుకుపోతే ఇక నుండైనా స్వామిభక్తిలో కోల్పోతున్న సర్వస్వానికి ఫుల్‌స్టాప్ పడుతుంది. లేదంటే నీకంటే ముందుగా గతంలో రెచ్చిపోయిన వర్గానికి గతికెందుకు మెతుకు లేదో నీకు భవిష్యత్తులో అదే స్థితి అన్నది మరువకు సుమ. ఇకనైనా ఆర్థికాభివృద్ధి వైపు, విద్యాభివృద్ధి వైపు అడుగులు వేసి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి భవిష్యత్తు తరాలకు మార్గదర్శులుగా నిలవండి.

## పలుకరించిన తొలకరి చిరుజల్లు.. పులకరించిన పుడమి తల్లి



**కోవెలకుంట్ల , జూన్ 2,ప్రభాతవార్త :**
ఎండులు నిప్పులల్లో చల్లని జిల్లులు తొలకరి జల్లులతో తనువుతో పాటు పుడమి తల్లి పులకరించింది. ఉక్క పోతకు ఉపశయనము కలిగింది.ఎండిన నేలమ్మ(పుడమి తల్లి) సేద తీర్చుకుంది. బారుడి తీవ్రత నేట ఇనుండి తగ్గుతుంది వేడి గాలులకు సెలవు చీటి ఇచ్చినట్లు అవుతుంది. భగ భగ మండిన సూర్యుడి మేఘపు దెబ్బకు దూరము జరిగే రోజు వచ్చింది. దాహంతో నెర్రెలు బారిన నేలలు వర్షపు చుక్క కోసం నోరులు తెరచి చూస్తున్న తరుణంలో అదివారము సాయంత్రము బారీ వర్షము కురువడముతో రైతుల కళ్లల్లో అనందము నింపింది. ఎండిన మట్టి జున్నుగా మారెందుకు తెలకరి చినుకులు వలపును కోరుతుంది అంటే సాగుకు సమాయత్త చేస్తుంది. నేల తల్లి చిరుజల్లులకు మట్టి పొంగుతుంది మట్టి వాసన మనసును తట్టి లేపిందిసుగందాలనీ ఒన చిన్న బోయి ఏడుస్తున్నంటే అమ్మ తనము మట్టిలోపురుడు పోసుకుంటుంది అంటే పుడమి తల్లి రైతన్నను ఏరువాకకు సిద్దము కావాలని అహ్వానము పలికింది.నింగి వైపు చూస్తే రైతన్నకు అశలు చిగురించే రోజు రానే వచ్చింది.నపేలలమ్మను అలడానికి నాగలి సిద్దం చేయడాడానికి తొలకరి పిలుపు నిస్తుంది రంగ వల్లుల నారుమళ్లకు రయన గావించే రోజు రానరే వచ్చింది. పచ్చిక కోకను నేసి భూమాతను అలంకరించినట్లు నీలిమేగాలు కమ్ముకని నాట్యమాడాయి.భూమిలో దాగిన కాండము చిగుర్లు వేసే పచ్చిగడ్డితో వయ్యారంగా కదులుతూ పలకరించే ఎండిన హృదయమంలలో చలివేంద్రము నింపేతే ఎలా ఉంటుందో తొలకిరి అలా పలుకరించింది.నిప్పుల వాగు దాటి బయటకి వచ్చినట్లు మేగాలు వర్షాం కనిపించింది. జీవులకు పనర్జీవం తొలకరి తొంగి చూడముతో సకుల జీవులకు తోలకరి వసంతమైన పలుకరించి కుండ పోత వర్షము కురిసింది.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్02, ప్రభాతవార్త**
శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీలక్ష్మి నరసింహస్వామి మ్యూజికల్ డాన్స్ అకాడమీ, హైదరబాద్ వారిచే స ంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ క్యార్రమంలో గణపతి ప్రార్ధన, మూషికవాహన, శివతాండవం, శవాష్టకం, చిల్వాష్టకం, లింగాష్టకం, శంకర శశిధర తదితర అష్టకాలకు, గీతాలకు జి.గాయిత్రి, పి.సాయివిధాత్రి, సి.సునంద, టి.భువనేశ్వరి, ఎం.తన్మయిశ్రీ, పి.పల్లవి తదితరులు నృత్య ప్రదర్శన చేసారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## నిత్యన్నదాన వితరణకు లక్ష రూపాలయలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్02, ప్రభాతవార్త**



శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు కర్ణాటక రాష్ట్రం సింధునూరు వాస్తవ్యులు శ్రీశర్వారి దేవిరెడ్డి రూ.1,11,111/-ల విరాళమును ఏఈఓ ఎం.ఫణిధర ప్రసాదుకు అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ - ఎస్ఐ తిరుపాలు



**బనగానపల్లెరూరల్ ,జూన్ 2, ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లా ఎసీ ప్ర కె.రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఎస్ఐ తిరుపాలు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ రోజున రౌడీషీటర్లు ఎలాంటి అల్లర్లకు పాల్పడకూడదని, దాడులను ప్రోత్సహించకూడదని హెచ్చరించారు. ప్రజల ప్రశాంత జీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిని జిల్లా నుంచి బహిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా 144 సెక్షన్‌తోపాటు 30 పోలీస్‌యాక్ట్ కూడా అమలులో ఉంటుందని కావునా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడదని, మరో మూడు రోజులు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని నిబంధనల మేరకు నడుచుకోవాలని వారిని హెచ్చరించారు. కనుక ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, బాణసంచా పేల్చడం, డీజే సౌండ్‌లను పెట్టడం వంటివి ఏర్పాటు చేయకూడదని ఆయన తెలిపారు. కావునా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు పర్యవేక్షణపై నియమాపకము

**నంద్యాల, జూన్ 5, ప్రభాతవార్తప్రతినిధి**
సార్వత్రిక ఎన్నికల్లో బాగంగా ఈనెల 4వ తేదిన నిర్వహించే ఈవీయంల పోస్టల బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పర్యవేక్షణ నిమిత్తం బారత ఎన్నికల సంఘం సీనియర అదికారులను పరిశీలకులుగా నియమించిందని జిల్లా కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు చెప్పారు. అందులో బాంగా అళ్లగడ్డ అసెంబ్లీ నియోజక వర్గంనకు దినేష్‌కుమారు, శ్రీశైలం నియోజక వర్గంకు భగవత్ కుమారుమిశ్రా, నందికోట్కూరుకు అభిజిత్‌ముఖర్జీ నంద్యాలకు రాహుల్‌సింగ్ ,బనగాదనపల్లెకు వేద్ ప్రకాశ్ మిశ్రా, డోన్ కు అమిత్‌కుమారులను పరిశీలకులుగా నియమించినట్లు కలెక్టరు చెప్పారు.

## బనగానపల్లెలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**బనగానపల్లె ,జూన్ 2, ప్రభాతవార్త:**
బనగానపల్లెలోని ఆదర్శ విద్యామందిర్ హైస్కూల్ 2008-2009 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 15 సంవత్సరాల క్రితం పదవ తరగతి పూర్తి చేసుకుని ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి టీచర్లు పలు మంచి వాఖ్యలు బోధించారు. విద్యార్థులు కూడా తమ గురువులతో గత అనుభూతులు, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు.

## వైభవంగా శ్రీ ప్రసన్నాంజనేయస్వామి జయంతి



**మద్దికెర, జూన్ 2, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా సరిహద్దున కసాపురం నందు వెలసిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం నందు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగలా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు మారుతిస్వామి ఆద్వర్యంలో ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు, శకుంతల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పుట్టపర్తి అన్నాజీరావు గురూజీ ప్రత్యేక ప్రవచనాలు భక్తాదులకు వినిపించారు. అనంతరం మారుతిస్వామి మాట్లాడుతూ మనదేశంలో హనుమంతుడి గుడి లేని చిన్న పల్లె కూడా లేదని పెద్ద పెద్ద పట్టణాల్లోనైతే హనుమంతుని దేవాలయాలు లెక్కలేదన్నారు. పిల్లలు, పెద్దలు, ఆడవారు, మగవారు అన్ని వయసుల వారు అన్ని వృత్తులు చేసే వారు అందరు కూడా హనుమంతుడిని పూజిస్తారన్నారు. విద్యార్థులకు బుద్దిని, శక్తిని ఇవ్వమని సైనికులు శక్తి కోసం ఇలా రకరకాలుగా ప్రార్థిస్తారన్నారు. పూర్వకాలంలో కోటల ద్వారాల వద్ద ఆంజనేయులు గుడి ఉంటుండేదని వస్తాదులు వ్యాయామశాలలోనూ హనుమంతుని పటం కచ్చితంగా ఉంటుందన్నారు. హనుమంతుడు అతని సహచరులు నిజానికి అందరు మనుష్యులేనని బుద్ధి, బలానికి దేహబలానికి వాక్చేతియానికి వివేచనాశక్తికి మరో పేరు హనుమంతుడు వాయుదేవుడు కుమారుడు అని మనందరికి తెలుసునని వాయువంటే జీవనాధారమైన శక్తి అన్నము లేకుంటే బ్రతకొచ్చు నీరు లేకుండా కొన్ని రోజులు బ్రతకవచ్చు కానీ గాలి లేకపోతే ఒక్క క్షణం కూడా బ్రతకలేమని వాయువంటే ప్రాణశక్తి అని అందువల్ల వాయుదేవుని కొడుకు అయిన హనుమంతుడిని ప్రాణదేవుడు అని కూడా పిలుస్తారన్నారు. ఈ హనుమంతుడు శ్రీ రాముని సేవలో జీవితాన్ని ధన్యం చేసుకుని ఆ దేవున్ని అలింగన భాగ్యాన్ని పొందగలిగిన పుణ్యాత్ముడు హనుమంతుడు అని దాసులలో అగ్రగన్యుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సత్రశాల జగదీష్ గుప్తా, వసుంధర, మాదినేని రవి శంకర్ ఎల్ఎల్‌బి కిరణ్‌మయి, స్టేట్ బ్యాంక్ మేనేజర్ కొండయ్య, రామ్, తలారి చరణ్ తేజ్, రాజశేఖర్, తలారి రాజశేఖర్, ఇంజనీర్ ముస్టూరు భాస్కర్, హనుమాన్ సేవ సమితి భజన బృందాలు సాంస్కృతిక డాన్స్ మాస్టర్ కళ్యాణి ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన ఆశ్రమ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ రోజు గ్రామాలలో సంయమనం పాటించాలి

**గోనెగండ్ల జూన్ 2 ప్రభాతవార్త**



గ్రామాలలో జూన్ 4వతేదిన ఎలక్షన్ కౌంటింగ్ రోజు ప్రజలు సంయమనం పాటించాలని ఎవ్వరు ఆవేశాలకు లోను కాకుండదని సంభరాలు జరుపుకోరాదని సీఐ రామకృష్ణయ్య అన్నారు.ఆదివారం గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో పోలీసులు సమావేశాలు ఏరాప్టు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మైకులలో బహిరంగంగా ప్రకటనలు కూడా చేస్తున్నారు.కౌంటింగ్ రోజు గ్రామాలలో బణాసంచా కాల్చడం ర్యాలీలు సభలు, సమావేశాలు, జనం గుంపుగా ఉండటం, మద్యం సేవించి కేకలు వేయడం చేయరాదని తెలిపారు.నిబంధనలను పాటించక పోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.ఎన్నికల నిబంధనలను వ్యతిరేకిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలుపుతున్నారు.

## మీర్జాపురం గ్రామస్థుల అధ్వర్యంలోనే అన్నదానం

**బనగానపల్లె (కొలిమిగుండ్ల), జూన్ 2, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండలంలోని మీర్జాపురం గ్రామంలో హనుమాన్ జయంతిని పురష్కరించుకొని గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించామని గ్రామ పెద్దలు పోరెడ్డి చిన్న రామసుబ్బారెడ్డి, మనోహార్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డిలు వెల్లడించారు. పోరెడ్డి చిన్నపురెడ్డి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరగలేదని గ్రామపెద్దలు, గ్రామస్థుల సంపూర్ణ సహకారంతోనే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఇందులో వ్యక్తిగతంగా ఏ ఒక్కరి ప్రమేయం లేదని గ్రామస్థుల సంపూర్ణ సహకారంతోనే హనుమాన్ జయంతి వేడుకలు విజయవంతంగా నిర్వహించినట్లు వారు వెల్లడించారు.

## మంగళవారం కోసిగిలో వారపు సంత రద్దు..

**- ఓట్ల లెక్కింపు నేపథ్యంలో 144 సెక్షన్ అమలు..**



**కోసిగి, జూన్ 2, ప్రభాతవార్త :** ప్రతి మంగళవారం కోసిగిలో జరిగే వారపు సంతను తాత్కలికంగా రద్దు చేసినట్లు మేజరు గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్వర రెడ్డి తెలిపారు.. ఈ నెల 4వ తేది మంగళవారం రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో భాగంగా ఓట్ల లెక్కింపు ఉంటుందని, కావున గ్రామంలో పోలీసు శాఖ 144 సెక్షన్‌ను విధించిదన్నారు.. కావున ఈ సెక్షన్ ప్రకారం ఒకే చోట ముగ్గురు లేదా, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడి ఉన్నట్లైయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందనిపోలీసు శాఖ నుండి తమకు ఉత్తర్వులు అందాయన్నారు.. కావున మంగళవారం కోసిగిలో జరిగే వారపు సంతతో పాటు మార్కెట్ యార్డులో జరిగే పశువుల సంతను కూడా రద్దు చేయడం జరిగిందన్నారు.. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలు, ఇతర గ్రామాల నుండి కోసిగి సంతకు వచ్చే వారు నడుచుకోవాలని సూచించారు..ఇక గ్రామంలో ఎక్కడ కూడా గుంపులు గుంపులుగా ఉండరాదు, పోలీసు వారు హెచ్చరికలు జారీ చేసారని తెలిపారు.. కావున కూరగాయల వ్యాపారం చేసేవారు, దుకాణదారులు, రోడ్లపై అంగళ్లను పెట్టే వారు ఈ హెచ్చరికను గమనించి మంగళవారం సంతకు రాకూడదని తెలిపారు..

## అలీబేగ్‌ను పరామర్శించిన మాజీ సర్పంచ్

**బనగానపల్లెరూరల్ ,జూన్ 2, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణానికి చెందిన అహమ్మద్ అలీబేగ్(ఆర్అండ్‌బీ రిటైర్డ్ ఏఈ) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స తీసుకుని తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. అ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆదివారం వారి నివాసానికి చేరుకుని అలీబేగ్‌ను పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బీసీ రాజారెడ్డి వెంట బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం తదితరులు ఉన్నారు.

# ఈవీయంలు ఎవరిని వరించునో..!?

## : 24 గంటల్లో బయట పడనున్న నాయకులు బండారం



**నంద్యాల, జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి**
సార్వత్రిక ఎన్నికలు గట్టము నేటితో ముగియనుండగా ఇక్కడున్న 12 మంది నాయకుల లెక్కలు తీసి వేతలు ఈవీయంల్లో దాగి ఉన్నాఇ ఇక 24 గంటల్లో ఈ బుల్లి ఈవీయంలోని లెక్కలు ఎవరిని వరించునో అనే టెక్షన్ అందరిలోను మొదలు అయింది. ఎజిక్టు పోల్ అంతా నమ్మదగినదిగా లేక పోవమడుతో అందరి దృష్టి కేవములు లెక్కింపు మీదనే పడింది. వారి భవితవ్యము ఈవీమంల్లో దాగి యున్న రాజజాసము బయట పడనుంది. నంద్యాలలో జిల్లాలోని 6నియోజకలున్నాయి కాబట్టి మొత్ _ం 12 మంది నాయకులుభవితవ్యం ఇక 24గంటల్లో తేలనుంది. నియోజక వర్గం మొత్తం 12మంది అభ్యర్థులు నువ్వా నేనా అనే రీతిలో ప్రచారము మొదలు పోలింగు వరకు అలాగే చేపట్టారు. అయితే మే 13న వారి రాజసాన్ని ఒటర్లు బుల్లి బాక్సు కులో అమర్చారు. అయితే ఒక్కోక్కరి భవితవ్యం బయట పసడితే తేలుతుంది. ఎవరు ఇన్, ఎవరు ఔట్ అనేది తేలనుంది. అయితే ఈ ఎన్నికలు రెండు ప్రదాన ప్రాంతీయ పార్టిలైన తెలుగు దేశం, వౌసిపికు చివరి ఎన్నికలని మేదావులు అంటున్నారు. ఎవరు విజయం సాదించిన మరోక పార్టిక లైఫ్ ఉండదని ఓటర్లుఅంటున్నారు. ఈ సార్వత్రిక ఎన్నిలో _ జిల్లాలఅట 1711 పోలింగు కేంద్రాల్లో ఉండగా 1389307 మంది ఓటర్లు ఉన్నారు వీరందరు ఈ నెల 13 న పోలింగు రోజున జిల్లాలో మొత్ _ం 82శాతముపైగా ఓటు హక్కును వినియోగించు కున్నారు. ముఖ్యంగ మహిళలు అదిక సంఖ్యంలో ఓటు వినియోగించుకున్నారు. అయితే నంద్యాల మాత్రము 75శాతము మాత్రమే పోలింగు జరిగింది. అలాగే పార్టిగలు9 కాకుండా వర్గాలతోనే ఓటింగు జరిగే ఏకైన నియోజక వర్గం అళ్లగడ్డం అక్కడ 81శాతము పోలింగు నమోదు కావడము విశేషము. మొత్తం 14 మందికి సంబందించిన రాజసం అంతా శాంతిరామ్: ఇంజనీరింగు, శాంతిరామ: మోడికల్, ఫార్మసి కాలేజిలోభద్ర పరచారము. ఈ నె 4వ తేది ఉదయం 8గంటలకే వీరి మొదటి రాత బయట పడుతుందని అంటున్నారు. అందులో బాగంగానంద్యాల అసెంబ్లీ నియోజక వర్గంనకు సీనియర్ నాయకుడు యన్యండి ఫరూక్ ఇవి చివరి ఎన్నికలనని అయనే స్వయంగా చెప్పుకోచ్చారు. అలాగే అయన పోటీ చేసిన యువనాయకుడు శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి మాత్రమే మంచి ఊపుమీద ఉన్నారు. ఇక్కడ ఇద్దరి గెలుపులపై జోరుగా పందెలు జరుగుతున్నాయి. గెలుపు మాది కాదు మాతే అంటు విజయంపై దీమా వ్యక్తం చేస్తున్నారు. నాయకులు భవితవ్యం ఎక్కడ మొదలు పెట్టి ఎక్కడ ముగుస్తుందనేది అసక్తికరముగా మారింది. అందులో బాగంగా నంద్యాల నియోజక వర్గంలో మొత _ం 205197(75)శాతము పోల్ కాగా ఓట్ల లెక్కింపు నంద్యాల మండలంలోని పోలూరు నుండి ప్రారంభించనున్నారు మొత _ం 20రౌండ్ల లెక్రింపను ముగియనుంది, 1నుంఇ 14 రౌండ్ల తోలిరౌండు పూర్తిగా నంద్యాల మండలంలోనివి పూర్తి చేస్తారు 15నుండి నందమూరి నగరు242పోలింగు బూత నుండి గోస్పాడు మండలంలోని ఓట్ల లెక్కింపుతో బివినగరులో ముగియనుంది. శ్రీశైలం నపుండి బుడ్డా రాజశేఖరరెడ్డి, శిల్పాచక్రపాణిరెడ్డిలు తలపడ్డారు. శ్రీశైలం 162760ఓట్లుఉన్నాయి. పోల్ అయిన ఓట్ల శాతము 82.99 ఇక్కడ అత్మకూరు, శ్రీశైలం, మహానంది, బండిఅత్మకూరువెలుగోడు మండలాలు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 23రౌండ్లలో ముగియనుంది., అయితే శ్రీశైలంఓట్లతో మొదలై, మహానంది మండలం గాజులపల్లెతో ముగియనుంది. అలాగే ఎస్సి రిజర్వు నియోజక వర్గమైన నందికోట్కూరులో నిబందన ప్రకారము గిత్త జయసూర్య, డాక్టరు సుధీరు తలపడ్డారు. అయితే ఇక ఒకడ పేరుకు మాత్రమే ఎస్సి రిజర్వు కాని పెత్తనం మొత్తం అక్కడ ఇమోతుబడులదే వీరి కనుసొగల్లోనే పోలింగు కూడా జరిగింది. ఇక్కడ విజయం సాదించిన అక్కడ రాజసం అంతా వారిదే? ఇక్కడ 184892 పోలింగు శాతము 84 అయింది. ఇక్కడ నందికోట్కూరు కొత్తపల్లె పాములపాడు, మిడుతూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా ఉన్నాయి. మొత్తం 20రౌండ్లతో లెక్కింపు ముగుస్తుంది. మొదటి పగిడ్యాల మండలంలోని నెహ్రూరు నగరుతో అర ంభమై పాములపాడు మండంలోని వేంపెంట గ్రామంలో సుంకులమ్మ కొట్టాలతోముగుస్తుంది. అళ్లగడ్డ నియోజక వర్గం ఇక్కడ పార్టిల కంటే వర్గాల మీదనే పోలింగు జరుగుతుంది. ఎరువ గెలిచిన పెద్ _గా మెజార్టి కూడా రాదు. ఇక్డక సిట్టింగ యంయల ఎ గుంగుల బ్రిజేంద్రనాద రెడ్డి , మాజీ మంత్రి భూమా అఖిలప్రియలు తలపడుతున్నారు. ఇక్కడ మొత్తం దొర్నిపాడు, ఉయ్యాలవాడ, చాగలమర్రి శిరువెల్లచ, అళ్లగడ్డ మండలాలుండగామొత్ _ం 195582 ఓట్లు ఉండగా పోలింగు రోజున 84.06శాతము నమోదు అయ్యాయి. ఇక్కడ 21రౌండ్లతో లెక్కింపు జరుగుతంది. ఇక్కడ దొర్నిపాడు మండలంలోని గుండుపాలలనుండి అరంభమై చాగలమర్రి మండలంలోని డివనిపె ంటతో ముగుస్తుంది. బనగానపల్లె నియోజక వర్గంలో సిట్టింగ యంయల్ఎ కాటసానిరామిరెడ్డి, మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డిలు తలపడు తున్నారు. ఈ నియోజక వర్గం మొదటి నుండి టెక్షన్ టెక్షన్గా ఉంది. చివరికు పోలింగు రోజున ఏమి జరుగుతోందోఅని అందరూ ఊహించారు. కాని ప్రశాంతముగానే ముగిసింది. ప్రచారము కాస్త స్వల్పంగా జరిగిన పోలింగులో ఎలాంటి ఇబ్బందుల తలెత్తలేదు. కాని లెక్కింపు తర్వాత ఏమిటి అనేది ఇక్కడిఅందరిన కలచివేసో _ంది? ఇక్కడి 203839 ఓట్లు ఉండగా పోలింగు రోజున 84.52శాతము బారీగా నమోదు అయింది, ఇక్కడ కోవెలకుంట్ల అవుకు కొలిమిగుండ్ల, బనగానపల్లె, సంజామల మండలాలుండగా బనగానపల్లెలోని పసుపల నుండి అరంభమై సంజామల మండలంలోని నొస్సంతో ముగియనుంది. డోన్ నియోజక వర్ _ంపైనే అందరి దృష్టి ఉంది, అక్కడ రెండు సార్లు కెఈ కుఉటుంబముపై పోటీ చేసి విజయం సాదించిన బుగ్గన మళ్లి పోటీ చేస్తున్నారు. ఇప్పుడే కూడా తలపడ్డి మూడు నాల్గు సార్లు ముఖ్యమంత్రి కేంద్ర మంత్రులుగా పని చేసిన పెద్ద కుటుంబము కోట్లపైనే మళ్లి తలపడ్డారు. ఇక్కడ అందరూ అనుకుంటున్నది అబివృద్దికి సీనియార్టి, నిజీయితీపై పోటీ జరుగుతుంది. ఇది చాలా చూడదగ్గ పోటీ అంటు అందరు అంటున్నారు. ఇక్కడి 188169ఓట్లు ఉండగా 82.77శాతము పోల్ అయ్యాయి. ఇక్కడ 21రౌండ్లతో ముగియనుంది అందులో ప్యాపిలి నుండి ప్రారింభించి గోర్లగుట్టతో ముగియనుంది. మొత _ం మీద రెండు ప్రదాన పార్టిలైన వైసిపి టిడిపిలకు ఈ ఎన్నిలక లైఫ్ అండ్ సమస్యగా మారాయని చెప్పాలి. వీరిందని భవితవ్యము ఇక 48గంటల్లో తేలనుంది. చూద్దాం ఎవరిని రాజసం వరిస్తోంది మరి.

## హత్యకేసులో నిందితులు అరెస్టు



**బేతంచెర్ల, జూన్ 2, ప్రభాతవార్తః** మండల పరిధిలోని రుద్రవరంలో గత నెల 25న జరిగిన బానాల హరిప్రసాద్ హతయకేసులో ముగ్గరు నిందితులను ఆదివారం అరెస్టు చేసినట్లు సిఐ ప్రియతమ్రెడ్డి తెలిపారు. వివరాల మేరకు హరిప్రసాద్ను అదే గ్రామానికి చెందిన కొత్తగొళ్ళ వెంకటేశ్వర్లు, కొత్తగొళ్ళ వెంకటసుబ్బయ్య, బీసన్న గారి చిన్నమద్దయ్యలు హత్యచేసినట్లు కేసు నమోదు అయింది. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం కర్నూలు రహదారిలోని సీతారామపురం మెట్ట వద్ద నిందితులు ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి కర్ర, రాయి, పిడిబాకును స్వాధీనం చేసుకొని వారిని అరెస్టుచేసి డోన్ కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు. అరెస్టు చేయడంలో ఎస్ఐ శివశంకర్నాయక్, పోలీస్ సిబ్బంది తిరుపాల్నాయక్, రాజునాయక్లున్నట్లు సిఐ తెలిపారు.

## కఠినంగా 144 సెక్షన్ అమలు.. డిఎస్పీ సీతారామయ్య



**ఎమ్మిగనూరు క్రైం ,జూన్ 02 ప్రభాతవార్త:**
ఓట్ల లెక్కింపు దృష్ట్యా ఎమ్మిగనూరు నియోజవర్గంలోని మంత్రాలయం, ఎమ్మిగనూరు మండలంలో 144 సెక్షన్, 130 సెక్షన్ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని ప్రజలు ఎలాంటి ర్యాలీలు, సభలు నిర్వహించ కూడదని, ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఒక క్యూఆర్టీ టీమ్, మొబైల్ పార్టీ టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో జూన్ 3న సాయంత్రం నుంచి కఠినంగా అమలు చేస్తామని డిఎస్పీ సీతారామయ్య తెలిపారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం, ఎమ్మిగనూరు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో దుకాణాలు తెరవరాదన్నారు. 3వ తేది సాయంత్రం నుంచి కౌటింగ్ ప్రక్రియ ముగిసే వరకు దుకాణాలు, హోటళ్లు, ఇతర వ్యాపార సముదాయాలు తెరవడానికి వీలులేదని చెప్పారు. అవాంఛనీయ సంఘనలను ఆదిలోనే కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అభ్యర్థుల కదలికను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు షాడో పార్టీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అల్లర్లకు, ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో పోలీసు సిబ్బంది లాఠీ, హెల్మెట్ తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలన్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి పోలీసు అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో ఎమ్మిగనూరు టౌన్ సిఐ మధుసూధన్ రావు, రూరల్ సిఐ మోహన్ రెడ్డి పాల్గోన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**గోనెగండ్ల జూన్ 2 ప్రభాతవార్త**
ఈ ఖరీఫ్ సీజన్లో ఎరువులు వ్యాపారులు రైతులకు ఎరువులు, విత్తనాలు, ఎంఆర్పి ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, ఏవో హేమలత హెచ్చరించారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఎరువుల వ్యాపారులు మందు నిల్వలను, ధరలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని, స్టాక్ రిజిష్టర్, బిల్లుబుక్ లను ధృవీకరించాలని కోరారు. విత్తనాలకు సంబందించిన సర్టిఫికేట్ ఆప్సోర్స్ ఇతర వివరాలు తప్పని సరిగా ఉండాలని సూచించారు. రైతులకు కొనుగోలు చేసిన వెంటనే వ్యాపారులు రసీదు తప్పని సరిగా ఇవ్వాలని కోరారు. పంట కాలం పూర్తి ఆయ్యేవరకు రసీదును భద్రంగా రైతులు దాచుకోవాలన్నారు.

## రెండు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్

**ఆదోనిలీగల్, జూన్02, ప్రభాతవార్త;** ఈనెల 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున అబ్కారీ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 3, 4వ తేదీల్లో మద్యం దుకాణణలు బంద్ చేస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల కౌంటింగ్ రీత్యా పట్టణంలో 144 సెక్షన్ కూడా ప్రభుత్వం విధించింది. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ ఉన్నతాధికారులు అధికారిక ప్రకటనలు కూడా చేశారు. రెండు రోజులపాటు మద్యం దుకాణణలు అధికారికంగా బంద్ చేయడంతో మద్యంప్రియులు బెంబేలెత్తుతున్నారు. ఎవరైనా కర్ణాటక మద్యాన్ని గానీ, ఆంధ్ర మద్యాన్ని గానీ బ్లాక్లో దొంగచాటుగా అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు చెప్పారు.

## ఆవుకు మండల ప్రజలకు హెచ్చరిక

**ఆవుకు, జూన్ 2, ప్రభాతవార్తః** రేపు ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున మండలంలోని అత్యవసర పరిస్థితుల్లో ఉంటే తప్ప గ్రామాల నుండి ఆవుకు పట్టణానికి రాకూడదన ఆయన హెచ్చరించారు. మండలంలో ఉన్న అన్నిగ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు నలుగురు మించి గుంపులుగా ఉండరాదని ఆయన తెలియజేశారు. మద్యం సేవించి గొడవలు పడరాదని ర్యాలీలు, ఊరేగింపులు, బానసంచాలు కాల్చడం, డిజేలు పెట్టడం, డ్రమ్ములు కొట్టడం వంటి కార్యక్రమాలు చేయకూడదని ఆయన తెలిపారు. గెలిచిన పార్టీకి సంబంధించిన వారు ఓడిపోయిన పార్టీ వారిని రెచ్చగొట్టడం, మరియు కవ్వింపు



చర్యలకు పాల్పడడం వంటివి చేయరాదని ఆయన తెలిపారు. అదేవిధంగా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే సబంధిత అధికారులకు తెలియజేయాని ఎస్ ఐ కిరణ్ అన్నారు.

## అత్యవసరమైతే బయటికి రండి : ఎస్ఐ రమేష్బాబు




**మద్దికెర, జూన్ 2, ప్రభాతవార్త**
రేపు ఎలక్షన్ కౌంటింగ్ ప్రక్రియ ఉన్నందున ప్రజలు మెడికల్ ఎమర్జెన్సీ ఉంటే తప్ప అనవసరంగా బయటకు రావద్దని ఎస్ఐ రమేష్బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ 144సెక్షన్, సిఆర్పిసి మరియు 30పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు నలుగురికి మించి గుంపులు, గుంపులుగా ఉండరాదన్నారు. మద్యం సేవించి ఒకరితో ఒకరు గొడవలు పడటం చేయరాదని, గెలిచిన వారు ర్యాలీలు, ఊరేగింపులు, బాణాసంచాలు కాల్చడం, డిజెలు పెట్టడం, డ్రమ్స్ కొట్టడం వంటివి చేయరాదన్నారు. సంబరాలు నిషేదమని గెలిచిన పార్టీకి సంబంధించిన వారు ఓడిపోయిన పార్టీ వారిని రెచ్చగొట్టడం మరియు కవ్వింపు చర్యలకు పాల్పడడం వంటివి చేయరాదన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ర్యాలీలు పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు.

## విద్యార్థులకు విద్యాకానుక రెడి



**- ఈనెల 12న పంపిణికి ఏర్పాట్లు**

**నంద్యాల విద్య, జూన్ 2, ప్రభాతవార్తః** రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 12న అన్నిపాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు అందించే విద్యకానుక కిట్లను అధికారులు సిద్దం చేశారు. వాటిని మండలస్టాక్ పాయింట్లకు కూడ చేరవేశారు. జూన్ 12న స్కూళ్లు తెరిచిన తొలిరోజే వాటిని పంపిణి చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. విద్యా కానుక కిట్లలో భాగంగా స్కూల్ బ్యాగ్, బెల్టు, బూట్లు, సాక్స్లు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్కుబుక్కులు, డిక్షనరీ, యూనిఫాం క్లాత్లు ఉంటాయి. వీటన్నింటిని విద్యార్థులకు అందజేయాల్సిన బాధ్యత అయా పాఠశాలల ఉపాధ్యాయులపై ఉంటుంది. వీటిని విద్యార్థులకు అందజేసి అన్లైన్లో నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్య కమిటీ చైర్మన్ ద్వారా విద్యార్థులకు అందించాలి. పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని కూడ నిర్వహించాల్సి ఉంటుంది. పాఠశాలలు తెరిచిన రోజు విదా ్యర్థులకు అందజేసే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



**దేవనకొండ, జూన్ 2, ప్రభాతవార్త**
ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అల్లర్లకు పాల్పడితే అట్టివారిపై చర్యలు తప్పవని పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం సా ్థనిక పోలీస్స్టేషన్లో సిఐ శ్రీనివాసులు ఆద్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన కౌంటింగ్ ఉన్నందున ప్రజలు ఎలాంటి అవాంచనీయ సంఘటనల జోలికి వెళ్లకుండ ఉండాలని, అల్లర్లు, గొడవలకు పాల్పడితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవన్నారు. అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు అల్లర్లు జరుగకుండ చూసుకోవాల్సిన భాద్యత నాయకులపై ఉందని సూచించారు. 144సెక్షన్ అమలులో ఉన్నందున బాణసంచా కాల్చడం, డబ్బులు, డిజె సౌండ్లు, ర్యాలీలు నిర్వహించరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పిటిసి డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



**మంత్రాలయం, జూన్ 2, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని వగరూరు గ్రామంవద్ద అక్రమ కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ ఆదివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు వగరూరు గ్రామానికి చెందిన కట్టుబడి ఖాదర్ అనే వ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తున్నారన్న రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో డాడిచేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ వ ్యక్తివద్దనుండి నాలుగు బాకు ్సల మద్యం(సుమారు 384 టెట్రా పాకెట్లు) మద్యాన్ని పట్టుకున్నామన్నారు. నిందితునిపై కేసు నమోదుచేసి రిమాండ్కు తరలించామన్నారు. వీరివె ంట హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## మహిళలకు బ్యూటీ పార్లర్ కోర్సులో ఉచిత శిక్షణ

**ఆదోని రూరల్, జూన్ 2, ప్రభాతవార్త :**
కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ద్వారా కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత మహిళలకు బ్యూటీ పార్లర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ బి శివప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ నుండి 30రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో 18సం॥ల నుండి 45సం॥ల మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం మరియు హాస్టల్ వసతి కల్పించబడునన్నారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలనుకునే ఆసక్తి గల అభ్యర్థులు ఆరు ఫోటోలు, రేషన్, ఆధార్ కార్డులు జిరాక్స్ కాపీలు, బ్యాంకు ఖాతా, విద్యార్హత కాపీలు తీసుకుని సంస్థ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కర్నూలులోని కల్లూరు తహశీల్దార్ కార్యాలయం పక్కనున్న కెనరా బ్యాంకు హౌసింగ్ బోర్డు బ్రాంచ్ పైన మూడవ అంతస్తు, 9000710508ను సంప్రదించాలన్నారు.

## పుస్తకాలకు నిలయం గ్రంథాలయం

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిడ్యాల, జూన్ 2, ప్రభాతవార్త :** పుస్తకాలకు నిలయం గ్రంథాలయం అనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ ఆద్వర్యంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాటా ్లడుతూ గ్రంథాలయంలోఅన్నిరకాల పుస్తకాలు అందుబాట్లో ఉన్నయనీ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయం వచ్చి విజ్ఞానం అభివృద్ధి చేసుకోవాలన్నారు. 7రోజుల



నీతికథలలోని సమయస్ఫూర్తి అనే కథను విద్యార్థుల చేత చదివించి వాటి బావం వివరించారు. ఈ కార్యక్రమంలో 20మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు క్యారమ్ ్స, స్కిప్పింగ్స్, క్రికెట్ ఆటలు విద్యార్థులు ఆడుకున్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణికె.మద్దమ్మ బిస్కెట్లు అందజేశారు.

## సమాజంలో నైతిక విలువలు చాల అవసరం

**- మాతృబాష, మన సంస్కృతిని కాపాడుకోవాలి**




**నంద్యాల విద్య, జూన్ 2, ప్రభాతవార్తః**
నేటి సమాజంలో చిన్నతనం నుంచి నైతిక విలువలతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరమని మన మాతృబాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యాభారతి అనంపురం జిల్లా అధ్యక్షుడు విద్యాసంస్థల చైర్మన్ డా.గడ్డం రామకృష్ణరెడ్డి, విద్యాభారతి దక్షిణ మధ ్యక్షేత్ర కార్యదర్శి లింగం సుధాకర్రెడ్డి, ఎద్దుల మహేశ్వర్రెడ్డి, డా.గెలివి సహదేవుడు సన్నా భాస్కర్లు పేర్కొన్నారు. రామకృష్ణ పిజి కళశాల నందు 18 రోజులుగా ఆచార్య ప్రశిక్షణ కార్యక్రమాన్ని విదా ్యభారతీ అధ్వర్యంలో నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను విద్యార్తులకు బోధించి వారిని భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదుగుదలకు తోడ్పడాలని సూచించారు. విద్యాబోధనలో నైతిక విలువలతో కూడిన బోధనతో పాటు విద్యార్థులను సంస్కారవంతులుగా తయారు చేయాలని సూచించారు. భవిష్యత్తులో అధ్యాపకులుగా రాణించాలని సూచించారు. ఇప్పుడున్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరడానికి శ్రీసరస్వతీ విద్యాపీఠం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మన విద్యావ్యవస్థ ద్వారా ఇంజనీర్లు, డాక్టర్లు తయారవుతున్నారే తప్ప మనిషిని విద్య యంత్రాలుగా తయారు చేస్తుందన్నారు. దేశంలోని నూతన విద్య విధానం అమలులోకి రానుందని ఈ విద్యవిధానం ద్వారా అందరికి సమాన హక్కు కలుగుతుందని పేర్కొన్నారు. నేటి సమాజంలో అన్నింటికి సమాధానం విద్య వ్యవస్థ మార్పుకావాలని కోరారు. కార్యక్రమంలో శిక్షణలో చేర్చుకున్న కళాత్మక విషయాలు, చిత్రలేఖనం, శా ్స్త్రీయ నృత్యం, నాటికలు, చెక్కభజన వంటి వాటిని ప్రదర్శించారు. కార్య క్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉషా క్రీడాకారులకు బిస్కెట్ ప్యాకెట్లు పండ్లు పంపిణి

**కర్నూలు హాస్పిటల్, జూన్ 2, ప్రభాతవార్తః** ఆదివారం పెద్ద మార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉషా వేసవి శిక్షణ శిబిరం భాగంగా ఉషా క్రీడాకారులకు బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లు పంపిణి కార్యక్రమానికి జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి జి శ్రీనివాసులు హాజరయి మాట్లాడుతూ చిన్నారులు చదువుతో పాటు మీకు నచ్చిన క్రీడల్లో రాణించాలని ఈ వేసవి సెలవులు వృథా చేయకుండా ఉషా మార్షల్ ఆర్ట్సలో చక్కని శిక్షణ తీసుకోవాలన్నారు. అనంతరం బిస్కెట్ ప్యాకెట్లను, పండ్లను పంపిణి చేశారు. జిల్లా ఉషా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈవేసవి సెలవుల్లో రోజు ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకు ఉషా శిక్షణ ఉంటుందని త్వరలో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయన్నారు. వివరాలకు 9440047196 నంబరును సంప్రదించాలన్నారు.



# కౌంటింగ్ కు పటిష్ట భద్రత : జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్

**: అల్లర్లకు పాల్పడితే.. గుర్తించి కఠిన చర్యలు**



**కర్నూలు, జూన్ 2ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా కేంద్రంలోని రాయలసీమ యూనివర్సిటి లో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సంధర్భంగా భారీ బందొబస్తు ఏర్పాట్లు చేశామని కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం సిద్ధం చేశామని, జిల్లాలో శాంతియుతం వాతావరణం కు రాజకీయ పార్టీలు, ప్రజలు, మీడియా సహకరించాలన్నారు. ట్రబుల్ మాంగర్స్, రౌడీషటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచామని, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకుజిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు. రాయలసీమ యూనివర్సిటి దగ్గర బందొబస్తు వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఇద్దరు అడిషనల్ ఎస్పీలు , 6 మంది డిఎస్పీలు, 20 మంది సిఐలు, 28 మంది ఎస్సైలు , 84 మంది ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుల్స్, 120 మంది కానిస్టేబుల్స్ , 40 మందిమహిళా కానిస్టేబుల్స్ , 196 మంది హోంగార్డులు, 87 మంది ఎఆర్ పోలీసులు, 2 స్పెషల్ పార్టీలు, కేరళ స్పెషల్ ఆర్మడు పోలీసు బలగాలు రాయలసీమ యూనివర్సిటి దగ్గర బందొబస్తు విధులలో ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా, కౌంటింగ్ కేంద్రంతో కలుపుకుని , సబ్ డివిజన్ లలో బందొబస్తు వివరాలు... ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 10 మంది డిస్పీలు, 51 మంది సిఐలు, ముగ్గురు ఆర్ ఐలు, 73 మంది ఎస్సైలు , 9 మంది ఆర్ ఎస్సైలు, 1060 మంది సివిల్ పోలీసులు , 200 మంది ఎఆర్ పోలీసులు , 300 మంది హోంగార్డులు ,జిల్లా పోలీసులతో పాటు ఇతర జిల్లాల పోలీసులతో పాటు, కేంద్ర పోలీసు బలగాలలోని ఎస్ఎఆర్ 20 మంది , ఎస్పీఎఫ్ 24 మంది , కేరళ సిఎ పి ఎఫ్ 1 కంపెనీ, బిఎస్ ఎఫ్ 1 కంపెనీ ఈ బందొబస్తు విధులలో ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 188 సమస్యాత్మక గ్రామాలను గుర్తించి 188 పోలీసు పికెట్స్ను ఏర్పాటు చేశారు. ఎన్నిక ఫలితాలు వెలువడిన అనంతరం గెలుపొందిన అభ్యర్ధులు వారి మద్దతుదారులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, డప్పులు వాయించడం, పెద్ద శబ్దాలు, భాణ సంచా పేల్చడం వంటివి నిషేధించాం. గెలుపోటములు సహజమని, ఓడిన వారి పట్ల కవ్వింపు చర్యలకు పాల్పడటం, హేళన చేయడం, రెచ్చగొట్టడం చేయరాదు. కౌంటింగ్ వేళ అపరిచితులు, అనుమానితులు లాడ్జిల్లో బస చేయకుండా చర్యలు తీసుకున్నాం. లాడ్జిల్లో తనిఖీలు ముమ్మరం చేశాం. యువత అల్లర్లు, గొడలలో పాల్గొని , కేసుల్లో ఇరుక్కొని భవిష్యత్తును పాడుచేసుకోకూడదని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన గుర్తింపు కార్డులు ఉన్నవారికి మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతి ఉన్నది. కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్ధులు ఉదయమే కౌంటింగ్ కేంద్రాల్లో ఉండాలి, మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతి లేదు. అభ్యర్ధుల వెంట గన్ మెన్ లకు మాత్రమే అనుమతి ఉంటుంది. కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్ధులు, ఎన్నికల కౌంటింగ్ సిబ్బంది పసుపుల రోడ్డులోని రాయలసీమ యూనివర్సిటి కౌంటింగ్ కేంద్రంలోకి బాయ్స్ హస్టల్ మెయిన్ గేట్ నుండి రావలెను. మీడియా వారు రాయలసీమ యూనివర్సిటీ ఎంట్రన్స్ గేట్ నుండి వచ్చి మీడియా రూమ్ కు చేరుకోవలెను. ఇది వరకే లూజ్ పెట్రోల్ ఇవ్వకుండా అన్ని పెట్రోల్ స్టేషన్ లకు నోటీస్ లు కూడా ఇవ్వడం జరిగింది. ఫైర్ క్రాకర్ లు కౌంటింగ్ రోజున అమ్మకుండా ఉండేందుకు ఫైర్ క్రాకర్ గోడౌన్స్ కు నోటీస్ లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా జంక్షన్ డైవర్షన్ పాయింట్, కట్ ఆఫ్ పాయింట్, ట్రాఫిక్ డైవర్షన్ వంటి భద్రత ఏర్పాట్లు చేశాం.మే 13 తేదిన జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించారని, అదే విధంగా జూన్ 4 వ తేదిన జరగబోయే ఎన్నికల ఓట్ల లెక్కింపునకు జిల్లా పోలీసు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ విజ్ఞప్తి చేశారు.

## పాణ్యం కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కౌంటింగ్ అబ్జర్వర్




**కర్నూలు, జూన్ 2ప్రభాతవార్త :**
సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ ఈ నెల 4వ తేదిన జరగనున్న సందర్భంగా పాణ్యం నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రాన్ని కౌంటింగ్ అబ్జర్వర్ బిపుల్ సైకియా పరిశీలించారు. ఆదివారం రాయలసీమ యూనివర్సిటీలోని పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి ఇంజనీరింగ్ బ్లాక్ లోని స్ట్రాంగ్ రూమ్ ను, కౌంటింగ్ హాల్, కంట్రోల్ రూం లను పాణ్యం నియోజకవర్గ కౌంటింగ్ అబ్జర్వర్ బిపుల్ సైకియా, పాణ్యం నియోజకవర్గ ఆర్వో/ జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పరిశీలించారు. పాణ్యం నియోజకవర్గ కౌంటింగ్ అబ్జర్వర్ బిపుల్ సైకియా మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 కార్యక్రమంలో భాగంగా పాణ్యం నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూములను, కంట్రోల్ రూమ్ లను పరిశీలించడం జరిగిందన్నారు.. కౌంటింగ్ ఏర్పాట్ల పై అబ్జర్వర్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్రియాశీలకమైన సందర్భాలలో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఎలా ముందుకు వెళ్లాలనే విషయాలను పాణ్యం ఆర్వోకు అబ్జర్వర్ సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా అధికారులు తక్షణమే స్పందించాలని అబ్జర్వర్ ఆదేశించారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలకు అవకాశం ఇవ్వకూడదని ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించాలని అబ్జర్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ముందుగా సాధారణ ఎన్నికలు-2024 సంబంధించి జూన్ 4న వెలువడనున్న ఫలితాల నేపథ్యంలో కౌంటింగ్ కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధం చేయడం జరిగిందని పాణ్యం ఆర్వో/జాయింట్ కలెక్టర్ అబ్జర్వర్ కు వివరించారు.సమావేశంలో పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తదితరులు పాల్గొన్నారు.

# సీమలోకి.. రుతుపవనాలు..!


**: మూడు రోజులు ముందే రుతుపవనాలు ఎంట్రీ**

**: అక్కడక్కడా చిరుజల్లులు షురూ...**

**: విత్తనాలు వేసేందుకు రైతుల ఏర్పాట్లు**

**: సాధారణ వర్షపాతాన్ని మించి వర్షాలు నమోదవుతాయన్న ఐఎండీ**

**రాయలసీమలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. రానున్న మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అనుకున్న సమయం కన్నా మూడు రోజులు ముందే రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడ చెదురు ముదురుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పొడి వాతావరణం ఉన్నచోట మాత్రం కొంత ఉక్కపోత ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది మొదటి మంచి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారిని సునంద పేర్కొన్నారు...**



**కర్నూలు, జూన్ 02, ప్రభాతవార్త :**
ఈసారి సకాలంలో దేశమంతా రుతు పవనాలు విస్తరించి భారీ వర్షాలు నమోదు కానున్నాయి. రెమాల్ తుపాను కూడా బంగ్లాదేశ్ వైపు మరలిపోవడంతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదలడానికి అనువైన వాతావరణం ఏర్పడింది. నైరుతి రుతు పవనాలు త్వరగా రాష్ట్రంలోకి ప్రవేశించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి త్వరగా తెలుగు రాష్ట్రాల్లో రుతు పవనాలు కదులుతుండటంతో రైతులు విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.
గత ఏడాది సరైన వర్షాలు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈసారి జూన్ నెల సాధారణ వర్షపాతాన్ని మించి వర్షాలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. కేవలం జూన్ నెల ఒక్కటే కాకుండా సెప్టెంబర్ వరకూ సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దక్షిణాదిన సాధారణం కంటే అధిక వర్షపాతం ఉంటుంది. జూన్-సెప్టెంబర్ అధిక వర్షపాతం నమోదు కావచ్చని తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో గత మూడు రోజులుగా తీవ్రమైన ఎండ, వేడి గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో 50 డిగ్రీలు దాటి అధిక ఉష్ణోగ్రత నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. నైరుతి రుతు పవనాలు త్వరగా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశిస్తుండటంతో ఎండ, వేడిగాలుల నుంచి ఉపశమనం లభించినట్లు అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.
వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ కారణంగా భూమిపై గతంలో ఎన్నడూలేని విధంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. పారిశ్రామిక యుగం ప్రారంభానికి ముందున్న పరిస్థితిని తీసుకొచ్చేందుకు తీర్మానాలు చేస్తున్నా.. వాటిని ఆచరించడంతో ప్రపంచ దేశాలు వెనుకబడి ఉన్నాయి. దీంతో సరైన సమయంలో వర్షాలు కురవక కరువు పరిస్థితులు నెలకుంటున్నాయి. దేశంలో వ్యవసాయ రంగానికి ఆధారమైన నైరుతి రుతుపవనాలు గతేడాది ముఖం చాటేశాయి. ఆలస్యంగా రావడంతో పాటు ఆశించిన వర్షాలను కురిపించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు అసాధారణ స్థాయిలో నమోదవుతున్నాయి. సాధారణం కంటే 5 నుంచి 8 డిగ్రీల మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదుకావడంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశానికి వర్షాలు కురిపించే నైరుతి రుతుపవనాలపై వాతావరణ విభాగం కీలక సమాచారం వెల్లడించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో దక్షిణాసియా అంతటా సాధారణానికి మించి వర్షాలు కురుస్తాయని సౌత్ ఆసియా క్లైమేట్ అవుట్‌లుక్ ఫోరం వెల్లడించింది. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్ నినో బలహీనపడి లానినో ఏర్పడుతోందని, దీంతో ఆగస్టు-సెప్టెంబరు మధ్య భారత్‌లో సాధారణం కంటే అధికంగానే వర్షాలు పడతాయని ఇప్పటికే ఐఎండీ అంచనా వేసింది. 2024 నైరుతి రుతుపవనాల కాలం (జూన్-సెప్టెంబరు)లో దక్షిణాసియాలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే అధికంగా వర్షాలు కురుస్తాయి. అయితే కొన్ని ఉత్తర, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో సాధారణం కంటే కొద్దిగా తక్కువ వానలు పడతాయి. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితులు మోస్తరుగా ఉన్నాయని, నైరుతి మొదటి సీజన్‌కి తటస్థమవుతుందని అంచనా వేసింది.
ఎల్ నినో కారణంగా మధ్య పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు వేడెక్కి, దేశంలో రుతుపవనాలను ప్రభావితం చేస్తుంది. తక్కువ వర్షపాతం, పొడి వాతావరణ పరిస్థితులకు కారణమవుతుంది. హిందూ మహాసముద్ర ద్విధ్రువ పరిస్థితులు భారత్‌లో రుతుపవనాలకు అనుకూలంగా ఉన్నట్టు అంచనా వేస్తున్నారు.

## ఓట్ల లెక్కింపులో అవాంతరాలు ఉండరాదు

**: పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఈసి అదేశాలు పాటించండి**

**నంద్యాల, జూన్ 2,ప్రభాతవార్తప్రతినిధి**
ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఎటు వంటి అవాంతరాలకు యతావు లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అవాంతరాలు కలిగించేందుకు ప్రయత్నిస్తే వారిని నిర్దాక్షణ్యంగా బయటకు పంపడమే కాకుండా చట్టపరంగాఈ వారిపై చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల అదికారి ముఖేష్‌కుమారమీనా వీడియో కాన్ఫరెన్సులో అదేశాలు జారీ చేశారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో తీవ్రమైన పోటీ నెలకొన్న దృష్ట్యా ఓట్ల లెక్కింపు జరిగే 4వ తేదితో పాటు దానిక ముందు తదుపరి రోజ.ఉల్లో బావాద్వేగాలలు అదుపు తప్పే అవకాశము ఉందన్నారు. ఇటు వంటి బావోద్వేగాలతో ఉద్రిక్త పరిస్థితులు ఉత్పన్న కాకుండా వాటి ప్రబావము ఓట్ల లెక్కింపు కార్యక్రమాలపై ఉండకుండా తగు చర్యలు ముందుస్తుగా జా గ్రత్తలు తీసుకోవాలని శాంతా భద్రతల పరిరక్షణ విషయంలో ఏ మాత్రము రాజీ పడకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు.ఈవీయలం కౌంటింగు పూర్తి అయిన వెంటనే అదే రోజు ప్రతి ఈవీయంకు సఅల వేసి భద్రపర్చాలని మరుసటి రోజు చేద్దాంలే అనుకుంటూ అ పనిని వాయిదాను వేయవద్దన్నారుప. పలితాల ప్రకటనకు సంబందించి ఫారం 20సి, 21ఇ లు ఓట్ల లెక్కింపు దినానికి మరుసటి రోజేఈసిఐ కి చేరాలా చేట్టాల్సిన చర్యలపై మార్గదర్శకాలను జారీ చేయడము జరిగిందని అందుకు అనుగుణంగా తగు చర్యలు చేపట్టాలన్నానరు. ఇండెక్సు కార్డులో ఎటు వంటి తప్పులకు అస్కారము లేకుండా ఎంతో జాగ్రత్తగా అ కార్డును పూరించాలని అయా కార్డులు అన్నీ ఈ నెల 8వ తేదిలోపు తమ కార్యాలయానికి అంద చేయాలన్నారు. ప్రతి కౌంటింగు టేబుల వద్ద ఒక ఏజెంటును నియమించుకునే అవకాశాన్ని కల్పించాలని అయితే అర్వో టేబుల వద్ద అభ్యర్థి లేనప్పుడు మాత్రమే ఒక ఏజెంటుకు అకాశము కల్పించాలన్నారు. కౌంటింగు కేంద్రంలోకి వచ్చే ఏసజెంటు చేతిలో ఫారం 17సి, ఎన్ను లేక పెన్సిల ఉండేలా చేడాలని చెప్పారు.

## బనగానపల్లె పట్టణంలోని పోలీస్ పికెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**బనగానపల్లె ,జూన్ 2, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి బనగానపల్లె పట్టణంలోని పోలీస్ పికెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పికెట్‌లోని సిబ్బందిని ఆదేశించారు. జూన్ 4వ తేదిన జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎటువంటి అల్లర్లు, గొడవలు జరగకుండా ఉండేందుకు జిల్లాలోని అన్ని స్టేషన్ల పరిధిలో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా మొత్తం పోలీస్ యాక్ట్ అమలులో ఉందని, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లు మినహా ఇతరులు ఎవరు అనవసరంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలకు రావద్దని



ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు మరియు వారికి సంబంధించిన వ్యక్తులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు చేయరాదని, క్రాకర్స్ కాల్చుటకు ఎలాంటి అనుమతులు లేవని, రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వారి పై నిఘా ఉంచడం జరిగిందని, జిల్లాలోని ప్రజలందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని ఆయన కోరారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.
**కవాతు నిర్వహించిన పోలీసులు :** బనగానపల్లె పట్టణంలో ట్రైనీ డీఎస్పీ రఘువీర్ ఆధ్వర్యంలో సీఐ గంటా సుబ్బారావు, ఎస్ఐ పి.రామిరెడ్డి, పోలీస్ సిబ్బందితో కలిసి ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ డీఎస్పీ రఘువీర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ రోజున ఎలాంటి అల్లర్లకు పాల్పడకూడదని, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగిస్తే అటువంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పోలీస్ పికెట్‌ను అకస్మాతుగా.. తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**ఆవుకు, జూన్ 2, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆవుకు పోలీస్‌స్టేషన్‌పరిదిలోని కొండమనాయిని పల్లి పికెట్‌ను ఆదివారం ఆకస్మాతుగా తనిఖీ చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ రేపు ఎన్నికల కౌంటింగ్‌ను దృష్టిలో వుంచుకొని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామంలోని ప్రజలు వివాదాలకు దూరంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పికెట్‌లోని సిబ్బందికి అదేశించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎస్ఐ హరినాధ్‌రెడ్డి, బనగానపల్లె సిఐ తిమ్మారెడ్డిలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా యు సి సి అమలు కావాలి

**- జీవన సంబంధం మోసాలకు అడ్డుకట్ట**

**- పర్సన్‌లా, సోషల్ లా అందరికి సమానం**

**కర్నూలు విద్య, జూన్ 2, ప్రభాతవార్తః** యూనిఫాం సివిల్ కోడ్ ఎంతో అవసరమని జీవన సంబంధం మోసాలకు యూ సి సితో అడ్డుకట్ట పడుతుందని పర్సన్ లా, సోషల్ లా అందరికి సమానమేనని జీవన సంబంధ విష సంస్కృతికి అడ్డుకట్ట వేసేందు కు యూ సి సి దేశవ్యాప్తంగా అమలు కావాలని భారత జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర కోరారు. ఆదివారం కర్నూలు నగరంలో 46వార్డు నరసింహారెడ్డి నగర్‌లో బిజెపి జిల్లా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ పెళ్లి, విడాకులు, ఆస్తి, వారసత్వం అంశాలను యూసిసిలో నిర్ధారించారని మత మద్యంలో వివక్షకు గురయితే వారికి న్యాయం జరుగుతుందన్నారు. జీవన సంబంధం వల్ల అబ్బాయిలు కానీ, అమ్మాయిలు కానీ మోసపోయే ప్రమాదం ఉందన్నారు. 18 సంవత ్సరాల లోపు వారు సంబంధంలో ఉండకూడదని ఉన్నట్లయితే అరునెలల కఠినగార శిక్షతో పాటు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు జరిమాన ఉంటుందని 18-22 సంవత ్సరాల మధ్య వారు జీవన సంబంధంలో ఉన్నట్లుయితే తల్లిదండ్రుల నుంచి అనుమతి ఉండేలా యూసిసి చెబుతుందన్నారు. యూసిసిని ఉత్తరఖండ్‌లో అమలు అవుతుంది. రాజస్థాన్‌లో అమలు కాబోతుందని అలగే ప్రతి మతంలో అందరికి ఒకటే అని దేశవ్యాప్తంగా యూ సి సి అమలు అయితే జీవన సంబంధాలను అరికడుతూ సనాతన ధర్మం వైపు నడుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు యాదవ్‌లు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్02,ప్రభాతవార్త**
లోక కల్యాణం కోస ం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.


## టిడిపి కార్యకర్తలు సంయమనం పాటించాలి

**- టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి**

**మాధవరం(మంత్రాలయం),జూన్ 2,ప్రభాతవార్త:**
మంత్రాలయం నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు సంయమనం పాటించాలని టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేపు అనగా ఈనెల 4వ తారీఖున జరిగే ఎన్నికల కౌంటింగ్ రోజున ఉమ్మడి పార్టీలైన టిడిపి,జనసేన,బిజెపి పార్టీల నాయకులు ఎటువంటి ఆడంబరాలకు వెళ్ళకుండా సంయమనం పాటించాలన్నారు.కార్యకర్తలు సహనం కోల్పోకుండా,అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా చట్టాన్ని గౌరవించాలన్నారు.ప్రభుత్వ అధికారులకు,ముఖ్యంగా పోలిస్ డిపార్ట్‌మెంట్‌కు సహకరించాల న్నారు. ప్రభుత్వం 144 సెక్షన్ విధించినట్లు పేర్కొన్నారు.కావున కార్యకర్తలు వీటిని దృష్టిలో ఉంచుకొని మెలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి,రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అనుమానస్పదస్థితిలో వ్యక్తి మృతి..!



**తుగ్గలి,జూన్ 2,ప్రభాతవార్త**
మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలో శ్రీరాములు(50)అనే వ్యక్తి అతనికి జిరిగిన అవమానం భరించలేక అనుమానస్పదంగా మృతి చెందినట్లు తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మారెళ్ల గ్రామానికి చెందిన శ్రీరాములు శనివారం ఉదయం ఊరువాకిలి దగ్గర కట్టపై కూర్చున్న అతనిని అదే గ్రామానికి చెందిన కొత్త కురువ హనుమంతు,పెద్దయ్యలు కాళ్లతో తన్ని అవమానపరిచారని ఈ విషయంపై అతడు మనస్థాపానికి గురై,అతని భార్య తలారి రంగమ్మ ఓదార్చినా కూడా ఆదివారం ఉదయం తమ పొలం ఎదురునున్న పొలంలో పురుగుల మందు సేవించి చనిపోయి పడి ఉన్నాడు. మృతుని కుమారుడు రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. గతంలో ఉన్న పాత కక్షలు మనసులో పెట్టుకుని శ్రీరాములును వారు కొట్టి బలవంతంగా మందుతాపడం వల్లే చనిపోయి ఉంటాడని వారిచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పదంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# గెలుపు నీదా.. నాదా..!

**- ఎగ్జిట్ పోల్స్‌తో పార్టీ నేతల్లో అయోమయం**


**- ఏ పార్టీ పుట్టి మునిగిందోనని ఆందోళన**

**- గ్రామాల్లో బెట్టింగుల జోరు..?**

**- కౌంటింగ్ కేంద్రాలకు భారీగా తరలివెళ్తున్న ఇరు పార్టీ నేతలు**

**- నాయకుల కదలికలపై పోలీసులు ఆరా**

**పెద్దకడుబూరు,జూన్ 2,ప్రభాతవార్త**
ఎన్నికల ఫలితాలు వెలువడే సమయం వచ్చేసింది. దీనికి తోడుగా ఎగ్జిట్ పోల్స్ విడుదల కావడంతో ఒక్కసారిగా గ్రామాల్లో పొలిటికల్ హీట్ పెరిగింది. ఎన్నికల ఫలితాల కోసం దాదాపు 20రోజులుగా ఎదురుచూసిన వైసిపి,టిడిపి ప్రధాన పార్టీ నాయకులు ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడుతుండడంతో తమ అభ్యర్థుల గెలుపును దగ్గరుండి చూడాలని మండల గ్రామాల నుండి జిల్లా కేం ద్రానికి భారీగా తరలి వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. వైసిపి,టిడిపి పార్టీ ముఖ్య నాయకులు ఇప్పటికే కర్నూలు కేంద్రంలో బంధువులు ఇళ్లు,లాడ్జిల్లో రూమ్స్ బుక్ చేసుకున్నట్లు ఆయా పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. తమ పార్టీ గెలుస్తుంది అంటే తమ పార్టీ గెలుస్తుందని ఎమ్మెల్యే స్థాయి నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసే పార్టీపై బెట్టింగులకు దిగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొన్న కోసిగి గ్రామానికి చెందిన వైసిపి నాయకురాలు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గెలుపుపై రూ.20లక్షలు పందెం వేస్తానని బహిరంగంగా వీడియోల ద్వారా సవాల్ విసరడంతో పొలిటికల్ సర్కిల్‌లో కాక పుట్టించింది. ఆమెకు ధీటుగా టిడిపి నాయకులు కూడా రూ.50లక్షల పందెం వేస్తామని ముందుకు రావడంతో అప్రమత్తమైన పోలీసులు ఇరువురిని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చి మరోసారి ఇలాంటి పందెలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలపై పార్టీ నాయకుల్లో నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. గ్రామాల్లో ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడిన ఎన్నికల ఫలితాలపై చర్చించుకుంటున్నారు. ఇటీవల సర్వే సంస్థలు విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ అధికార వైసిపి పార్టీకి కొన్ని సంస్థలు అనుకూలంగా మరికొన్ని సంస్థలు టిడిపి పార్టీకి అనుకూలంగా ఎగ్జిట్ పోల్స్ ప్రకటించడంతో ఎన్నికల ఫలితాలు రసవత్తరంగా మారాయని చెప్పవచ్చు. గత వారం రోజులుగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గెలుస్తారని లేదు టిడిపి నేత రాఘవేంద్రరెడ్డి గెలుస్తారని మండలంలో వైసిపి,టిడిపి కార్యకర్తలు సవాళ్లు



విసురుకున్నారు. మరి కొంతమంది ఆయా దేవుళ్లకు టెంకాయలు కొడుతూ తమ అభిమాన నేతలు గెలవాలని పూజలు చేశారు. ఎన్నికల ఫలితాలు వస్తున్న సందర్భంగా గ్రామాల్లో గొడవలు జరగకుండ ఉండేందుకు ఎస్ఐ మహేష్‌కుమార్ ఆద్వర్యంలో పోలీసులు ఆయా పార్టీల నాయకులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా తోక జాడిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ర్యాలీలు,బాణసంచా కాల్చరాదని చెప్పి పంపించారు. నియోజకవర్గంలో ఇరు పార్టీల నాయకుల దృష్టి పెద్దకడుబూరు మండలంపై పడింది. గత ఎన్నికల్లో వైసిపికి 10వేల మెజార్టీ వచ్చింది. ఈ సారి మండల ప్రజలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపారోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్‌ను నమ్ముకుని బెట్టింగులకు పాల్పడితే అంతే సంగతులని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఏదిఏమైనా ఎన్నికల ఫలితాల్లో ఏ పార్టీ నాయకుడైనా ప్రజా తీర్పును గౌరవించాల్సిందేనని అందుకు ఒకరోజు వేచి చూడక తప్పదు మరి..